# కూకట్‌పల్లిలో హైడ్రా కూల్చివేతలు

- కూకట్‌పల్లి పరిధిలోని అల్విన్ కాలనీ, హైదర్‌నగర్‌లోని డైమండ్ ఎస్టేట్
- లేఅవుట్లో ఏళ్లుగా భూ వివాదానికి హైడ్రా చెక్
- లేఅవుట్లో 79 మంది అసలు ప్లాట్ల యజమానులకు హైడ్రా న్యాయం
- సర్వేనెంబర్ 145లో 9.27 ఎకరాల విస్తీర్ణంలో డైమండ్ ఎస్టేట్స్ లేఅవుట్
- 79 మంది మధ్యతరగతి ప్రజలు ఈ లేఔట్‌లో ప్లాట్లను కొనుగోలు
- ఆ స్థలం మాదని శివదుర్గా ప్రసాద్,మరికొందరితో కలిసి ఆ స్థలాన్ని ఆక్రమణ
- న్యాయస్థానంలో గెలిచినా,స్టే తెచ్చుకొన్న శివదుర్గా ప్రసాద్
- స్టే వెకేట్ అయినా స్థలాన్ని వదలని కబ్జాదారుడు
- హైడ్రాకు ఫిర్యాదు చేయడంతో ఆక్రమణలన్నీ కూల్చివేత
- హర్షం వ్యక్తం చేసిన స్థలం యజమానులు..హైడ్రాకు కృతజ్ఞతలు

**కూకట్‌పల్లి-నవభూమిప్రతినిధి**

హైడ్రా మరొకమారు అక్రమార్కుల భరతం పట్టడానికి రంగంలోకి దిగింది. కూకట్పల్లి పరిధిలోని అల్విన్ కాలనీ, హైదర్‌నగర్‌లోని డైమండ్ ఎస్టేట్ లేఅవుట్లో ఎన్నో సంవత్సరాలుగా కొనసాగుతున్న భూ వివాదానికి చెక్ పెట్టింది. ఈ లేఅవుట్లో 79 మంది అసలు ప్లాట్ల యజమానులకు హైడ్రా న్యాయం చేసింది. కబ్జాదారుల చెరలో ఉన్న ఈ లేఅవుట్ ను హైడ్రా అధికారులు విడిపించి అసలు యజమానులకు అప్పగించారు. డైమండ్ ఎస్టేట్స్ లే అవుట్ కబ్జా హైదర్ నగర్ డివిజన్లోని సర్వేనెంబర్ 145లో సుమారు 9 ఎకరాల 27 గుంటల విస్తీర్ణంలో డైమండ్ ఎస్టేట్స్ లేఅవుట్ ఏర్పాటు చేశారు. అయితే 2000 సంవత్సరంలో 79 మంది మధ్యతరగతి ప్రజలు ఈ లేఔట్‌లో ప్లాట్లను కొనుగోలు చేశారు. ఆ తర్వాత కొంతకాలానికి ఆ స్థలం తమదని శివ దుర్గ ప్రసాద్ అనే ఒక వ్యక్తి మరికొందరితో కలిసి ఆ స్థలాన్ని ఆక్రమించుకున్నారు. కోర్టులో గెలిచిన అసలు యజమానులు అసలు యజమానులు ప్లాట్ల వద్దకు రాకుండా, న్యాయస్థానం నుండి స్టే తెచ్చుకుని అసలు యజమానులను ఇబ్బంది పెట్టారు. ఇక్కడ 79మంది ప్లాట్ల యజమానులు కోర్టు మెట్లెక్కారు. న్యాయ పోరాటం చేసి సుదీర్ఘ విచారణ తర్వాత గత సంవత్సరం సెప్టెంబర్లో శివ దుర్గ ప్రసాద్ పైన కేసు గెలిచారు. న్యాయస్థానం ఈ స్థలాలు బాధితులకు చెందుతాయని తీర్పు ఇవ్వడంతో బాధితులు ఊపిరి పీల్చుకున్నారు. కానీ కబ్జాదారులు మాత్రం స్థలాన్ని ఖాళీ చేసిపోలేదు. హైడ్రా కబ్జా దారుల కట్టడాల కూల్చివేత, అసలు యజమానులకు అప్పగింత దీంతో బాధితులంతా ప్రజావాణి కార్యక్రమంలో హైడ్రాను ఆశ్రయించి తమ గోడు వెళ్లబోసుకున్నారు.



వారి ఫిర్యాదును స్వీకరించిన హైడ్రా అధికారులు తక్షణమే స్పందించి నేడు కబ్జాదారులు కట్టిన నిర్మాణాలను కూల్చివేసి, ఆ లే అవుట్ స్థలాన్ని స్వాధీనం చేసుకున్నారు. అసలు యజమానులకు స్థలాన్ని ఇవ్వడంతో 79 మంది మధ్య తరగతి వర్గాలకు చెందిన యజమానుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. %ూశ్రీంశీ =ముం% ఆంజనేయ స్వామి మా ఇంటికి వచ్చారని అనసూయ ఎమోషనల్ హైడ్రాకు ధన్యవాదాలు తెలిపిన స్థల యజమానులు వారంతా హైడ్రా పనితీరుకు జయ జయ ద్వానాలు పలికి సుదీర్ఘ పోరాటం తర్వాత తమ స్థలాన్ని దక్కించుకున్నారు. వారంతా అక్రమార్కుల చెర నుండి తమ స్థలాన్ని విడిపించిన హైడ్రాకు ధన్యవాదాలు తెలిపారు.






నవభూమి
తెలంగాణ అనుబంధం
20 మే,2025 మంగళవారం పేజీలు:4
www.epaper.navabhoomi.in

# 5364 ఇందిరమ్మ ఇండ్లకు రూ. 53.64 కోట్లు చెల్లింపు

- ఇప్పటివరకు 20,104 ఇండ్ల గ్రౌండింగ్
- రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి





**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి మే 19 :-** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా కూడా ఇండ్లనిర్మాణ పనులు పూర్తయిన మేరకు ప్రతి సోమవారం నిధులు విడుదల చేస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. బేస్ మెంట్ పూర్తిచేసుకున్న 1383 ఇండ్లకు , గోడలు పూర్తియిన 224 ఇండ్లకు సోమవారం నాడు 16.07 కోట్ల రూపాయిలను విడుదల చేయడం జరిగిందని తెలిపారు. మొత్తంగా ఇప్పటివరకు బేస్ మెంట్, గోడలు పూర్తిచేసుకున్న 5, 364 లబ్దిదారులకు రూ, 53.64 కోట్లు చెల్లించడం జరిగిందన్నారు.సోమవారం నాడు జూమ్ మీటింగ్ ద్వారా లబ్దిదారుల చెల్లింపులపై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల పధకానికి సంబంధించి పైలట్ ప్రాజెక్ట్ కింద 47,335 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయగా ఇప్పటి వరకు 20,104 ఇండ్లు గ్రౌండింగ్ అయ్యాయని ఇందులో 5140 ఇండ్లు బేస్‌మెంట్, 300 ఇండ్లు గోడల నిర్మాణం వరకు మరో పది ఇండ్లు శ్లాబ్‌ల వరకు పూర్తయ్యాయని తెలిపారు. మధ్యవర్తుల ప్రమేయానికి తావులేకుండా నాలుగు విడతల్లో లబ్దిదారులకు నేరుగా వారి ఖాతాలోనే జమ చేస్తున్నామని తెలిపారు. బేస్ మెంట్ పూర్తైన తర్వాత లక్ష రూపాయిలు, గోడలు పూర్తైన తర్వాత 1.25 లక్షల రూపాయిలు, శ్లాబ్ పూర్తిచేసుకున్న తర్వాత 1.75 లక్షల రూపాయిలు, ఇల్లు పూర్తైన తర్వాత మిగిలిన లక్ష రూపాయిలు విడుదల చేస్తామని వివరించారు. వానాకాలాన్ని దృష్టిలోపెట్టుకొని వీలైనంత త్వరగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పూర్తిజరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు

# భూమి విక్రయం విషయంలో ముగ్గురిపై కేసు నమోదు

- పోలీసులకు ఫిర్యాదు చేసిన రియల్ ఎస్టేట్ వ్యాపారి

**కూకట్ పల్లి, మే17, (నవభూమి ప్రతినిధి) :** భూమి విక్రయం పేరుతో ఓ రియల్ ఎస్టేట్ వ్యాపారిని రూ.1 కోటి మేర మోసం చేసిన ఘటన కే బి హెచ్ పి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. బాధితుడైన సౌత్ మురారి మోహన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కెపిహెచ్బి పోలీసులు కేసు నమోదు చేశారు. వివరాల్లోకి వెళితే... సనత్ నగర్ లో నివసించే మురారి మోహన్ గత 15 ఏళ్లుగా రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారు. 2022లో మల్లికార్జున అనే వ్యక్తి సుమారు 11 ఎకరాల భూమి ఉందని తెలిపి, సతీష్ రెడ్డి, జయశ్రీ అనే వ్యక్తుల పరిచయం చేశాడు. వారి మాటలను నమ్మిన మురారి, మొత్తం రూ.1 కోటి నగదు, చెక్కల రూపంలో సతీష్ రెడ్డికి దశలవారీగా చెల్లించారు. చివరికి భూమి రిజిస్ట్రేషన్ కోసం జయశ్రీ మరో రూ.1 కోటి డిమాండ్ చేయడంతో మోసపోయానని గుర్తించారు. జయశ్రీ తన భర్త బ్రహ్మానంద రెడ్డితో కలిసి బెదిరింపులకు పాల్పడ్డారని ఫిర్యాదులో తెలిపారు. ఈ మేరకు పోలీసులు మల్లికార్జున, సతీష్ రెడ్డి, జయశ్రీలపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

# రైతు గుర్తింపు కార్డుల దరఖాస్తు నమోదు చేసుకోవాలి

## ఏఈఓ హరీష్

**వాజేడు మే 19 నవభూమి :-** ఆధార్ తో దేశంలోని ప్రతి పౌరునికి గుర్తింపు ఇచ్చినట్లుగానే ప్రతి రైతుకు 11 నెంబర్లతో విశిష్ట సంఖ్య (యూనికోడ్) కేటాయించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. కేంద్ర ప్రభుత్వం రైతులకు కల్పించే పథకాలు లబ్ది పొందాలి అంటే రిజిస్ట్రేషన్ తప్పకుండా చేసుకోవాలని ఏఈఓ హరీష్ అన్నారు. పేరూరు చిన్న గొల్లగూడెం రాంపురం భూమి (రెవిన్యూ )పట్టా ఉన్న ప్రతి ఒక్క రైతు ఈ ఫార్మర్ రిజిస్ట్రీ తప్పక చేసుకోవాలని రైతు విశిష్ట సంఖ్యను (ఫార్మర్ ఐడి) పొందుటకు

1. ఆధార్ కార్డు జీరాక్స్
2. పట్టా పాస్ బుక్ జీరాక్స్‌లు
3. ఆధార్ కి లింక్ అయి ఉండాలని పేరూరు రైతు వేదిక నందు మంగళవారం ఏఈఓ కు దరఖాస్తులు అప్పగించాలని అన్నారు.పిఎం కిసాన్ లబ్ధిదారులకు తదుపరి విడత 2000 రూపాయలు రావాలంటే ఖచ్చితంగా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని అలాగే పంటల బీమా , పంట నష్టం, క్రాప్ లోన్స్ వంటి వాటికి కూడా దీనిని అనుసంధానించారని కావున రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు

# ఉత్తమ ఉద్యోగి అవార్డు గ్రహీత, ఏజెన్సీ గౌడ బిడ్డ ముత్యాల ప్రసాద్



**ములుగు మే 19 నవభూమి:-** ములుగు జిల్లా వాజేడు మండలం చిన్న గొల్లగూడెం గ్రామం నిరుపేద కుటుంబానికి చెందిన ఏజెన్సీ గౌడ ముద్దు బిడ్డ ముత్యాల ప్రసాద్ చిన్ననాటి నుండి ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించి ఉన్నత చదువులు చదివి ప్రభుత్వ ఉద్యోగి పొంది డాక్టరేట్ పట్టా అందుకున్నారు. 2024-25 సంవత్సరానికి గాను ఉత్తమ ఉద్యోగి అవార్డు పొందారు.ఈ అవార్డు అరుణాచలప్రదేశ్, అస్సాం, మేఘాలయ, మణిపూర్, మిజోరం, నాగాలాండ్, త్రిపురా రాష్ట్రాల్లో అయన చేసిన సేవలను గుర్తించి ఈ అవార్డు శ్రీ తపన్ చక్రబర్తి ప్రాంతీయ డైరెక్టర్, గువాహటి చేతుల మీదుగా అందుకున్నారు. అవార్డు అందుకోవడం చాలా గర్వకారణంగా ఉందని సంతోషం వ్యక్తం చేశారు.ఇలాంటి అవార్డులు మరెన్నో అందుకోవాలని తోటి బంధువు మిత్రులు ఆశీర్వదించారు

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిత్యవసర వస్తువుల పంపిణీ

**రామగిరి, మే 19 నవభూమి న్యూస్:** లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ డైరెక్టర్ మధుకర్ రెడ్డి  పెళ్లి రోజును పురస్కరించుకొని కల్వచర్ల గ్రామంలో నివాసం ఉంటున్న ఒక నిరుపేద కుటుంబానికి ఒక నెలకు సరిపడ నిత్యవసర సరుకులు సోమవారం మధుకర్ రెడ్డి చేతుల మీదుగాఅందజేయడం జరిగింది. అనంతరం క్లబ్ అధ్యక్షుడు మోలుమురీ శ్రీనివాస్ డైరెక్టర్ మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అనేక సేవ కార్యక్రమంలో చేయడం జరుగుతుందని తెలిపారు. ఈరోజు డైరెక్టర్ మధుకర్ రెడ్డి తమ సంతోషకరమైన సమయాన్ని ఒక పెద కుటుంబానికి సహాయం చేయడం గొప్ప విషయం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు మోహన్, తీగల శ్రీధర్, అసం రాజు, నాంసాని సందీప్ పాల్గొన్నారు



# మనోధైర్యంతో యువత జీవించాలి

- డాక్టర్ వెంకన్న బాబు కుటుంబాన్ని పరామర్శించిన మహిళా న్యాయవాది సబియా సుల్తానా, ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షురాలు మోటివేషనల్ స్పీకర్ అలియా సుల్తానాలి



**షాద్‌నగర్-నవభూమి ప్రతినిధి :** నేటి సమాజంలో యువత ఆత్మస్థైర్యంతో, మానసిక శాంతితో జీవించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇటీవల జరిగిన డాక్టర్ వెంకన్న బాబు కుమారుడు మహర్షి ఆత్మహత్య ఘటనలో ఈ విషయం మరింత స్పష్టమవుతోంది. ఈ విషాదకర సంఘటనపై స్పందించిన సీనియర్ న్యాయవాది సబియా సుల్తానా, ప్రెసిడెంట్, సయ్యద్ సుల్తానా ఎడ్యుకేషనల్ సొసైటీ అండ్ మోటివేషనల్ స్పీకర్ అలియా సుల్తానా, బాధిత కుటుంబాన్ని వారి స్వగృహంలో మృతుడి భార్య రజితను కలసి సానుభూతి తెలిపారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....యువత మానసిక ఒత్తిడిని జయించేందుకు మనోధైర్యాన్ని పెంపొందించుకోవాలి. వారి ఎదుగుదలలో ఎదురయ్యే ప్రతి సమస్యకు ఇది పరిష్కార మార్గం అవుతుంది. చిన్న చిన్న సమస్యలవల్ల మనసులోని స్థైర్యాన్ని కోల్పోవడం వల్లే యువత ఆత్మహత్యల దిశగా పయనిస్తున్నారనీ, దీనివల్ల కుటుంబాల్లో తీరని విషాదం నెలకొందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే తల్లిదండ్రులు, , మిత్రులు, యువతను తరచూ మాటలతో, ప్రోత్సాహంతో నడిపించాల్సిన బాధ్యత వహించాలన్నారు. యువత తమ జీవితానికి విలువనిస్తూ, ఓర్పు, ఆశ, విశ్వాసంతో ముందుకు సాగాలని ఆమె పిలుపునిచ్చారు. మానసిక ఆరోగ్యం, భావోద్వేగాలను నియంత్రించుకునే విద్యా విధానం నేటి సమాజానికి ఎంతో అవసరం. యువత తమలోని సామర్థ్యాన్ని గుర్తించి, తేలికైన మార్గాలకన్నా నడకకు కష్టమైన ధైర్యమార్గాన్ని ఎంచుకోవాలని ఈ సందర్భం మనందరికీ గుర్తు చేస్తోంది.

# పుచ్చలపల్లి సుందరయ్య జీవితం అందరికీ ఆదర్శం

- సిపిఎం మండల కార్యదర్శి డి బాల్ రెడ్డి



**వీపనగండ్ల, మే 20 నవభూమి-** సిపిఎం వీపనగండ్ల మండల కమిటీ ఆధ్వర్యంలో కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 40 వ వర్ధంతి సభలు వీపనగండ్ల, గోపాల్ దీన్నే గ్రామలలో చిత్రపటానికి పూలమాల వేసి వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి డి బాల్ రెడ్డి మాట్లాడుతూ,,, దక్షిణ భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత, ఆదర్శ పార్లమెంటేరియన్,తన జీవితం ఆదర్శంగా గడిపిన కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య బాల్యంలోనే అంటరానితనానికి వ్యతిరేకంగా ఇంటినుంటే సామాజిక న్యాయం కోసం అడుగులు వేయడం జరిగింది అని అన్నారు. గాంధీ పిలుపు మేరకు సహాయ నిరాకరణ ఉద్యమంలో పాల్గొన్నారు. అసమానతలు లేని సమాజం రావాలంటే కమ్యూనిస్టు పార్టీ ఒకటే మార్గమని నమ్మి కమ్యూనిస్టు పార్టీలో చేరి దక్షిణ భారత దేశంలో కమ్యూనిస్టు పార్టీ నిర్మాణం చేసిన వ్యక్తి కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య అన్నారు. పిల్లలు ఉంటే స్వార్థం వస్తుందని ఉద్దేశంతో పిల్లలు లేకుండా ఆపరేషన్ చేసుకొని తన జీవిత మొత్తం ప్రజా ఉద్యమానికి అంకితం చేసిన మహా నాయకుడు సుందరయ్య అని కొనియాడారు. భూస్వాములు జమీందారులకు వ్యతిరేకంగా తెలంగాణ సాయుత రైతంగ పోరాటం నడిపిన గొప్ప మహానుభావుడు అని అన్నారు.సిద్ధాంతాన్ని చదువడమే కాదు దాన్ని ఆచరించిన మహా నాయకుడు వారి స్ఫూర్తితో రానున్న రోజుల్లో ప్రజా ఉద్యమాలను బలోపేతం చేసి, ప్రజా పునాది నిర్మించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు సిహెచ్ వెంకటయ్య, బాలస్వామి, మండల నాయకులు జక్కుల ఆశన్న, నక్క ఈశ్వర్, శేఖర్ రెడ్డి, నాయకులు చంద్రయ్య, వెంకటేశ్వర్ గౌడ్, రాముడు, ఆంజనేయులు, రామన్ గౌడ్, తిరుపతయ్య, రామకృష్ణ ,నవీన్, శాంతయ్య, తదితరులు పాల్గొన్నారు.

# జీవకోటికి బతుకు భయం

- అభివృద్ధి పేరిట విధ్వంసం
- తరిగిపోతున్న పచ్చదనం
- 22న ప్రపంచ జీవ వైవిధ్య దినోత్సవం



**నస్పూర్, మే 20 నవభూమి-** భూమి మీద ప్రతీ జీవికి ఒక ప్రత్యేక ఉంది. ఈగ, దోమ, గద్ద, ఎద్దు, నత్త, పీత సూక్ష్మజీవులు ఎంతో కొంతప్రాధాన్యం కలిగి ఉన్నాయి. ఇవన్నీ పరోక్షంగా ఒకదా నికొకటి ఆధారపడి జీవిస్తూ ప్రకృతిలో ఆహ్లాదాన్ని నింపుతూ వాటి ధర్మాన్ని అవి నిర్వర్తిస్తున్నాయి. మానవుడి విలాసవంత మైన జీవితం ప్రకృతిని శాసిస్తు న్నందున మానవ మనుగడ తో జీవ వైవిద్యం ప్రశ్నార్థకంగా తయారైంది. జీవ వైవిధ్యానికి ఆయువు పట్టుగా నిలిచిన అడవులు, నీటి ఆవాసాలు ద్వంసమై పోతున్నాయి. వీటిపై ఆధారపడి జీవిస్తున్న కోట్లాది జీవరాశుల మనుగడ ప్రశ్నర్థాకంగా తయారైంది. పులులు, రుతలు, ఎలుగు బంట్లు, జింకలు, మనుబోతులు, నీలుగాయి, రాబందులు, సీతాకొకచిలు కలు, బట్టమేక పిట్టలు, ఊర పిచ్చుకలు, పాలపిట్టలు, అడవి పావురాలు, రకరకాల అడవి కోళ్లు, తదితర పక్షులు కనిపించకుండా పోయా యి. ఈ నెల 22 బుధవారం ప్రపంచ జీవవైవిధ్య సంర క్షణ దినం సందర్భంగా ఆంధ్రజ్యోతి ప్రత్యేక కథనం.. జీవ వైవిద్యాన్ని కాపాడేందుకు ఐక్య రాజ్య సమితి 1992లో బ్రెజిల్ రాజధాని రియో డి జెనేరియోలో తొలిసారిగా జీవ వైవి?ధ్య దినోత్సవాన్ని నిర్వహించింది. 2012లో హైదరాబాద్‌లో 11వ జీవ వైవిధ్య సదస్సు నిర్వహించగా ఇందులో 193 దేశాలకు చెందిన ప్రతిని ధులు పాల్గొని జీవ వైవిధ్యాన్ని కాపాడేందుకు ప్రతిన బూనాయి. భారత ప్రభుత్వం 2002లో జీవ వైవిధ్య చట్టాన్ని తీసుకువచ్చింది. వన్యప్రాణులను వేటాడే వేటగాళ్లకు బయోడైవర్సిటీ యాక్ట్-2002 ప్రకారం నాన్ బెయిలబుల్ శిక్షలను విధించే అవకాశం ఉంటుంది. మంచిర్యాల జిల్లాలో లక్షకు పైగా హెక్టార్ల అటవీ విస్తీర్ణం కలిగి ఉండగా ఎన్నో జీవజాతులకు అనుకూలంగా ఉన్నది.

పచ్చదనం పెరగాలి- అటవీ సంపద తరిగిపోవడం వలన పక్షులకు, జంతువుల సహజ సిద్ధమైన ఆవాసాలు కోల్పోయి వాటి జీవన విధానానికి ముప్పు వాటిల్లడంతో అంతరించి పోతున్నాయి. భూగోళంపై జీవిస్తున్న అన్ని జీవకోటి ప్రాణులతో మానవుడికి ప్రత్యక్షంగానో, పరోక్షంగా సంబంధాలు ఉన్నాయి. మానవుడి దెబ్బకు పుడమి పేగు తెంచుకుని అడవులపై ఆధారపడి జీవిస్తున్న చాలా ప్రాణులు కనుమరుగవుతున్నాయి. అభివృద్ధి పేరిట సాగుతున్న విధ్వంసం కారణంగా నేడు భూతా పం విపరీతంగా పెరుగుతోంది. మానవాళి చర్యల కారణంగా ఓజోన్ పొర చిద్రమవుతూ భూగోళాన్ని మరింతా వేడి పుట్టిస్తోంది. అభివృద్ధిలో కొత్త పుంతలు తొక్కుతున్న మనం జీవ వైవిధ్యాన్ని నిర్లక్ష్యం చేస్తూ ఎన్నో పర్యావరణ సమస్యలను, భయంకర విపత్తులను కారణమవుతున్నాం

# ఈ డబ్ల్యూఎస్ రిజర్వేషన్లను రద్దు చేయాలని సంతకాల సేకరణ



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి-నవభూమి-** ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంలోని నస్పూర్ సోమవారం నిర్వహించారు. ఆర్థికపరమైన రిజర్వేషన్లు చెల్లవని 1993లో ఇందిరా సహాని కేసులో సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగంలోని ఆర్టికల్ 103 ను సవరించి ఈడబ్ల్యూఎస్ పేరుతో అగ్రకులాలకు 10 శాతం రిజర్వేషన్లు కల్పించడం అంటే ఇది బీసీ లకు తీవ్ర అన్యాయమని మండిపడ్డారు.ఏ ఉద్యమం చేయకుండానే అగ్రకులాలకు 10 శాతం రిజర్వేషన్ కల్పించిన బిజెపి ప్రభుత్వం గత 40 సంవత్సరాలుగా బీసీల జనాభా ప్రతికన రిజర్వేషన్లు కల్పించాలని ఉద్యమాలు చేస్తున్న,న్యాయమైన ప్రజాస్వామ్యవాటా ఇవ్వకపోవడం పూర్తిగా బీసీల పై వివక్షతని అన్నారు.ఏ ప్రభుత్వాలు మండల్ కమిషన్ 27% రిజర్వేషన్లు అవకాశాలు కల్పించాలని నివేదిక ఇచ్చినప్పటికి కేంద్ర ప్రభుత్వం ఉద్యోగాల్లో బీసీలకు 15% మాత్రమే ఇచ్చిందని తెలిపారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం బీసీల న్యాయమైన ప్రజాస్వామ్య వాటా 50 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని లేని పక్షం లో ఈ అంశాన్ని బీసీ సమాజం దృష్టి కి తీసుకెళ్లి బీజేపీ ని బీసీ సమాజం ముందు దోషిగా నిలబెడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో జిల్లా అధ్యక్షులు గుమ్మల శ్రీనివాస్, నాయకులు గజేల్లి వెంకటయ్య, శాఖపురి భీంసేన్, సీపతి రాములు,తోకల వెంకటేష్, వేముల కిరణ్ పాల్గొన్నారు

# వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి



**పరిగి,మే19 (నవభూమి)** దోమ మండల పరిధిలోని ఎల్లారెడ్డిపల్లి గ్రామంలో రాజు మమత వివాహం సోమవారం ఎస్ జి గార్డెన్ లో జరిగింది.ఈ వివాహ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కొప్పుల నాగిరెడ్డి,పరిగి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు,దోమ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గోపాల్ గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ గుర్మిట్కల్ మల్లేశం,శశిధర్ రెడ్డి లింగంపల్లి బిఆర్ఎస్ నాయకులు భీమయ్య తదితరులు పాల్గొన్నారు

# వివాహ విందు వేడుకలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు



**వీపనగండ్ల, మే 20 నవభూమి-** వీపనగండ్ల మండల కేంద్రానికి చెందిన మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు వంగల వెంకటరెడ్డి సుకన్య దంపతుల కుమారుడు అఖిల్ రెడ్డి, నిమిత వివాహ విందు వేడుకలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు హాజరయ్యారు. జిల్లా ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షుడు ఇంద్రకంటి వెంకటేష్, సీనియర్ నాయకులు బాల్ రెడ్డి, ఎస్ రవీందర్ రెడ్డి, బసవరాజ్ గౌడ్, బొల్లారం సుదర్శన్ రెడ్డి, చిన్నారెడ్డి, కావలి మహేష్, గోపి, బాపూజీ గౌడ్ తదితరులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

# నిరుపేద కుటుంబానికి అండగా నిలిచిన భూక్యా జాన్సన్ నాయక్



**జన్నారం, నవభూమి:-** మండలంలోని కామన్ పల్లి గ్రామంలో ఆరు నెలల క్రితం బీఆర్ఎస్ కార్యకర్త కామెర దుర్గయ్య అనారోగ్యంతో మృతి చెందారు.దుర్గయ్య సంఘటన మరువకముందే తన కూతురు అయినటువంటి కామెర మౌనిక సోమవారం రోజున అనారోగ్యంతో మృతి చెందింది.విషయం తెలుసుకున్న బీ ఆర్ ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ భూక్యా జాన్సన్ నాయక్ మౌనిక అంత్యక్రియల కోసం తన వంతుగా ఆర్థిక సహాయం అందించి వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు..ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు పేరం శ్రీనివాస్ , తేజావత్ భరత్ నాయక్ , భూక్య శ్రీనివాస్ , బైకం లక్ష్మణ్ , జాడి వెంకటేష్ , జునుగురు గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# టేకులపల్లి తహసిల్దారుగా బాధ్యతలు చేపట్టిన ముత్తయ్య

**టేకులపల్లి మే 19 నవభూమి ప్రతినిధి:** టేకులపల్లి మండల తహసిల్దారుగా పి ముత్తయ్య సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఇప్పటివరకు ఇక్కడ తహసీల్దారుగా పనిచేసిన నాగ భవాని బదిలీపై వెళ్లారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో నాగభవాని టేకులపల్లి తాసిల్దారుగా బదిలీపై రావడం జరిగింది

## కళా ప్రదర్శనలతో అట్టహాసంగా ప్రారంభమైన

# రత్నగిరి ఫౌండేషన్ సాంస్కృతిక సమ్మర్ క్యాంప్

- సంస్కృతి సాంప్రదాయలను నేటితరం విద్యార్థి యువత అలవర్చుకోవాలి
- వేసవిలో సెలవులను వృధా చేయకుండా ఏదో ఒక ఆక్టివిటీని నేర్చుకోవాలి
- ఫౌండేషన్ కన్వీనర్ కేతూరి ధర్మతేజ అధ్యక్షతన సాంస్కృతిక సమ్మర్ క్యాంప్
- జగన్ మోహన్ రావు విద్యార్థులకు పలు సూచనలు
- కళాకారులూ ప్రదర్శించిన కళారూపాలు అలరించాయి
- మహిళా కళాకారుల బోనాల కోలాటం ఉత్తేజం
- కళాక్షేత్రం టీమ్ వారు వేసిన పెయింటింగ్ చూపారులను ఆకట్టుకుంది
- పేరిణి నాట్యం టీమ్ ప్రదర్శించిన కళా రూపం ఆకర్శితులను చేసింది

**ఉమ్మడి మహబూబ్ నగర్ మే 19(నవభూమి బ్యూరో):** వేసవి సెలవులను పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ వారి సహకారంతో రత్నగిరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సాంస్కృతిక కళా శిక్షణ తరగతులు కొల్లాపూర్ పట్టణంలోని మినీ స్టేడియం నందు నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా హాజరైన మేనేజింగ్ ట్రస్టిస్ జూపల్లి జగన్ మోహన్ రావు యువనాయకులు జూపల్లి అరుణ్ ప్రారంభించారు. ఫౌండేషన్ కన్వీనర్ కేతూరి ధర్మతేజ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కళాకారులూ ప్రదర్శించిన కళారూపాలు అలరించాయి.కర్ణాటక సంగీతం పరిచయ కార్యక్రమం జగిత్యాల నుంచి వచ్చిన మహిళా కళాకారుల బోనాల కోలాటం ఉత్తేపరిచింది. కళాక్షేత్రం టీమ్ వారు వేసిన పెయింటింగ్ చూపారులను ఆకట్టుకుంది. పేరిణి నాట్యం టీమ్ ప్రదర్శించిన కళా రూపం ఆకర్శితులను చేసింది.

ఈ సందర్భంగా యువ నాయకులు జూపల్లి అరుణ్ మాట్లాడుతూ సంస్కృతి సాంప్రదాయలను నేటితరం విద్యార్థి యువత అలవర్చుకోవాలని సెల్ ఫోన్లలో రీల్స్ కు అలవాటు పడి ఇతర వాటి పట్ల దృష్టిని కేంద్రీకరించ లేకపోతున్నారని వేసవిలో సెలవులను వృధా చేయకుండా ఏదో ఒక ఆక్టివిటీని నేర్చుకోవాలని అందులో భాగంగానే తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక శాఖ వారి సహకారంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని. ఈ క్యాంపులో రాష్ట్ర జాతీయ స్థాయికి వెళ్లెందుకు మెరుగైన వారిగా తీర్చిదిద్దాలని కళాకారులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో





జగన్ మోహన్ రావు ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో కర్ణాటక సంగీతం ట్రైనర్ శ్రీనివాస్ యాదవ్, పెయింటింగ్ ట్రైనర్స్ ప్రవీణ్, జితేందర్, హర్షిత.బోనాల కోలాటం ట్రూనర్స్ బోడిగ కవిత, చాపల లావణ్య.పెరిణి నాట్యం ట్రైనర్స్ సుమంత్ బృందం వీరితోపాటు ప్రస్తుత మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు.జూపల్లి యువసేన యూత్ కాంగ్రెస్ నాయకులు, ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.









# అక్రమ నిర్మాణ పనులు నిలిపివేత

## నిర్మాణ పనులు నిలిపివేస్తున్న పోలీసు, రెవెన్యూ అధికారులు- అధికారుల తీరుపై నిరసన



**నెన్నెల, మే 19(నవభూమి ప్రతినిధి):** మండల కేంద్రంలోని ఎంఈవో కార్యాలయం ఎదుట సర్వే నంబరు 876లో చేపట్టిన ఇంటి నిర్మాణం వివాదాస్పదంగా మారింది. ప్రభుత్వ భూమిలో నిర్మాణం చేపడు తున్నారని రెవెన్యూ, పోలీసు అధికారులు పనులను అడ్డుకోగా, తమపై అధికారులు కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారని ఇంటి యజ మాని, అతడి కుటుంబీకులు సోమవారం ఆందోళనకు దిగారు. మెయిన్ రోడ్డు పక్కన కీసరి సాయికుమార్ అనేవ్యక్తి కంటేనర్ హౌజ్ నిర్మాణం చేపట్టగా ప్రభుత్వ స్థలం ఆక్రమణకు గురవుతుందని ఫిర్యా దులు అందడంతో రెండు రోజుల కిందట బెల్లంపల్లి ఆర్డీవో ఇంటిని సీజ్ చేశారు. సాయికుమార్‌పై పోలీసులు కేసు కూడా నమోదు చేశారు. అయినప్పటికి పనులు కొనసాగుతున్నాయని తెలుసుకున్న అధికారులు సోమవారం మరోసారి వెళ్లారు. డిప్యూటీ తహసీల్దార్ ప్రకాష్, ఆర్ఐ సులోచన, ఎస్సై ప్రసాద్ సిబ్బందితో చేరుకొని పను లను నిలిపివేశారు. ఇంటి నుంచి బయటకు వస్తే సీజ్ చేస్తామని చెప్పారు. సాయికుమార్‌తో పాటు అతడి తల్లి, భార్య పిల్లలు లోపలి నుంచి బయటకు వచ్చేందుకు నిరాకరించారు. మహిళా పోలీసులు తల్లి సుశీలను బయటకు తీసుకురాగా ఆమె ఏడుస్తూ స్పృహ కోల్పో యింది. ఆమెను వెంటనే 108 అంబులెన్స్‌లో బెల్లంపల్లికి తరలిం చారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఇంటిని సీజ్ చేయాల్సిం దేనని చెప్పి మిగతా వారిని కూడా బయటకు పంపి తాళాలు వేశా రు. తన భార్య ఒంటిపై బంగారం అమ్మి కొనుక్కున్న స్థలంలో ఇల్లు నిర్మించుకుంటే రాజకీయ నాయకుల ఒత్తిడితో పనులను అడ్డుకుంటు న్నారని కీసరి సాయికుమార్ వాపోయారు. తమను మాత్రమే టార్గెట్ చేసి ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు.

# మంత్రి 'పొంగులేటి' పర్యటనను విజయవంతం చేయాలి

## అధికారులకు సూచనలు ఇస్తున్న కలెక్టర్ కుమార్ దీపక్- కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల మే 20 నవభూమి-** ప్రభుత్వం చేపట్టిన భూభారతి నూతన ఓఆర్ఓ చట్టం -2025లో భాగంగా జిల్లాకు వస్తున్న రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పర్యటనను అధికారులు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని కలెక్టర్ కుమార్ దీపక్ సూచించారు. సోమవారం జిల్లాలోని భీమారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన భూభారతి చట్టం 2025 అవగాహన కార్యక్రమం సంబందించిన ఏర్పాట్లను జిల్లా గ్రామీణాబివృద్ధి అ?ధికారి కిషన్, తహసీల్దార్ సదానందం, ప్రత్యేక తహసీల్దార్ వనజరెడ్డిలతో కలిసి పరిశీలించారు. అనంతరం జైపూర్ మండల కేంద్రంలోని సింగరేణి థర్మల్ ప్లాంట్‌లోని హెలీప్యాడ్ స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా బందోబస్తు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో సంబంధిత అదికారులు పాల్గొన్నారు. భూభారతి చట్టంపై అవగాహన కల్పించేందుకు తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి మంగళవారం భీమారంకు రానుండగా సోమవారం ఏర్పాట్లను డీసీపీ భాస్కర్, ఏసీపీ వెంకటేశ్వర్లు పరిశీలించారు. సభ కోసం భీమారంలోని జిల్లా పరిషత్ పాఠశాల ప్రాంగణాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సీఐ వేణు చందర్, అధికారులు పాల్గొన్నారు.



# కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లుల వద్ద ఎక్కువ సమయం నిలపకుండా వేగంగా దించుకునేలా చర్యలు తీసుకోవాలి

- కలిసి రైస్ మిల్లర్ అసోసియేషన్ సభ్యులతో, ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్లతో సమావేశం
- రైతులకు వేగంగా నగదు జమ అయ్యేవిధంగా అన్లోడింగ్ ప్రక్రియ వేగవంతం కావాలి
- ట్రాన్స్పోర్టర్లు సైతం టెండర్ లో ప్రతిపాదించిన విధంగా లారీలను అందుబాటులో ఉంచాలి
- లారీల సంఖ్యను పెంచాలి
- విరుద్ధంగా వాహనాలు బయట తిరిగితే చర్యలు తీసుకోవాలి
- జిల్లా లేబర్ అధికారిని సంప్రదించి పరిష్కారం అయ్యే విధంగా ముందుకెళ్లాలి
- వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి





**వనపర్తి మే 19(నవభూమి ప్రతినిధి):** జిల్లాలో రైతుల నుంచి కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లుల వద్ద ఎక్కువ సమయం నిలపకుండా వేగంగా దించుకునేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ రెవెన్యూ జి. వెంకటేశ్వర్లు తో కలిసి రైస్ మిల్లర్ అసోసియేషన్ సభ్యులతో, ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసిన తర్వాత మిల్లులు, గోడౌన్లకు తరలించేందుకు ట్రాన్స్పోర్టేషన్ సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ధాన్యాన్ని మిల్లుల వద్ద ఒక రోజుకు మించి ఎక్కువ నిలపవద్దని వేగంగా దించుకునేలా ఏర్పాట్లు చేయాలన్నారు. మిల్లులో ధాన్యం దించుకోవడానికి కావలసిన లేబర్ ను ఏర్పాటు చేసుకోవాలన్నారు. తేమ, తాలు పేరుతో తరుగు పేరు చెప్పి రైతులను ఇబ్బందులకు గురి చేయవద్దని మిల్లర్లకు సూచించారు. రైతులకు వేగంగా నగదు జమ అయ్యేవిధంగా అన్లోడింగ్ ప్రక్రియ వేగవంతం కావాలన్నారు.ట్రాన్స్పోర్టర్లు



సైతం టెండర్ లో ప్రతిపాదించిన విధంగా లారీలను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. లారీల సంఖ్యను పెంచాలని సూచించారు. అందుకు విరుద్ధంగా వాహనాలు బయట తిరిగితే చర్యలు తీసుకోవాలని డీటీవోకు ఆదేశించారు. లేబర్ సమస్య విషయంలో జిల్లా లేబర్ అధికారిని సంప్రదించి పరిష్కారం అయ్యే విధంగా ముందుకెళ్లాలన్నారు. మిల్లర్లు తమ సొంత వాహనాలు ఉంటే ధాన్యం ట్రాన్స్పోర్ట్ కు వినియోగించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో పౌరసరఫరాల డి ఎం జగన్ మోహన్, జిల్లా వ్యవసాయ అధికారి గోవిందు నాయక్, మార్కెటింగ్ అధికారి, రైస్ మిల్లర్ అసోసియేషన్ అధ్యక్షుడు, ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్లు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు

# రైతులందరికీ గుర్తింపు కార్డులు

- ఐడీ కార్డులున్న వారికే కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు

**ఆత్మకూరు, మే 20 నవభూమి-** చిన్న, పెద్ద కంపెనీల్లో పని చేసే వారికి, ప్రభుత్వ ఉద్యోగులందరికీ గుర్తింపు కార్డులుంటాయి. కానీ దేశానికి అన్నం పెట్టే రైతుకు మాత్రం ఏ గుర్తింపు లేకుండా పోయింది. అందుకే ప్రతీ రైతుకు గుర్తింపు కార్డు (ఫార్మర్ ఐడీ కార్డు) ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. అందుకోసం వ్యవసాయ శాఖ కార్యాలయాల్లో వివరాలు నమోదు చేసుకొని గుర్తింపు కార్డు తీసుకోవాలని సూచిస్తోంది. గుర్తింపు కార్డులున్న రైతులకే సంక్షేమ పథకాలు అమలు అవుతాయని చెప్తోంది. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం కిసాన్ సమ్మాన్ యోజన ద్వారా పాస్‌బుక్ ఉన్న రైతులందరికీ ఏడాదికి రూ. 6 వేల చొప్పున పెట్టుబడి సాయం అందిస్తోంది. పథకాన్ని వర్తింప చేసేందుకు రైతులందరూ గుర్తింపు పొంది ఉండాలని సూచిస్తోంది. ఈ విషయంపై రైతులకు అవగాహన కల్పించేందుకు వ్యవసాయ శాఖ అధికారులు సదస్సులు నిర్వహిస్తున్నారు.

**మరిన్ని సంక్షేమ పథకాలు**

రైతులకు అండగా నిలిచేందుకు కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే కిసాన్ సమ్మాన్ యోజనతో పాటు, ఫసల్ బీమా యోజన, సబ్సిడీపై ఎరువులు, విత్తనాల పంపిణీ, జల సమృద్ధి యోజన తదితర పథకాలను అమలు చేస్తోంది. భవిష్యత్తులో మరిన్ని సంక్షేమ పథకాలు అమలు చేసేందుకు ఫార్మర్ ఐడీ కార్డులు అందించాలని నిర్ణయించింది. అందుకోసం రైతులం దరూ గుర్తింపు పొందాలని సూచిస్తోంది. అందుకోసం రైతులు పట్టాదారు పాస్ బుక్, ఖాతా, ఆధార్ కార్డులకు సంబంధించిన కాపీలతో వ్యవసాయ కార్యాలయంలో




సంప్రదించాలని వ్యవసాయ శాఖ అధికారులు సూచిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు వర్తిస్తే, రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన రైతు భరోసా, రైతు బీమా, బోనస్ వంటి పథకాలు వర్తించవేమో అని రైతులు అపోహలకు గురవుతున్నారు. కానీ కేంద్ర ప్రభుత్వ పథకాలతో రాష్ట్ర ప్రభుత్వ పథకాలకు సంబంధం ఉండదని, గుర్తింపు పొందిన ప్రతీ రైతుకు కేంద్ర ప్రభుత్వ పథకాలు వర్తిస్తాయని వ్యవసాయ శాఖ అధికారులు అధికారులు చెప్తున్నారు.

జిల్లాలో 2.80 లక్షల సాగు భూమి

వనపర్తి జిల్లా వ్యాప్తంగా 2.80 లక్షల ఎకరాలకు పైగా సాగు భూమి ఉంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశ పెట్టిన కిసాన్ సమ్మాన్, రైతు భరోసా తదితర పథకాల వర్తింపు లెక్కల ప్రకారం 1.90 లక్షల మంది రైతులు పట్టాదారు పాస్‌బుక్ కలిగి ఉన్నారు. కానీ ఇప్పటి వరకు మండలాల వారీగా పదుల సంఖ్యలోనే రైతులు గుర్తింపు పొందారు. మరో రెండు వారాల్లో వానాకాలం సీజన్ ప్రారంభం కానుంది. దీంతో రైతులందరూ గుర్తింపు పొందేలా వ్యవసాయ శాఖ అధికారులు గ్రామాల్లో పర్యటించి అవగాహన కల్పించాల్సి ఉంది.